

వుండమూటి సూర్యం

"దవేజీ!"

"......"

"ఒరేయ్! దవే!" మాట పూర్తవక ముందే భళ్ళున తెరుచుకొన్న తలుపుని చూసి పిలుస్తున్న మనిషి కంగారుపడి కళ్ళు మూసుకొన్నాడు. ఒక్క క్షణం పాటు 'నే నింకో గదికి రాలేదు కదా!', అనుకొన్నాడు. 'కాలేజీ ప్రిన్స్' అని పేరు సంపాదించిన దవేజీ మొహమంతా ఉబ్బి, కళ్ళు ఎర్రగా అగ్నిగోళాల్లా ఉండి రూపు లేకుండా ఉన్నాడేమిటా! అను కొన్నాడు, ఆ వచ్చిన కుర్రాడు. 'కొంప దీసి తాగలేదు గదా వీడు' అనికూడా అనుకొన్నాడు.

"రా! నిలబడి పోయావేం? లోపలికి రా!" తలుపులు బార్లా తెరిచాడు దవేజీ. రూంలోకి అడుగు పెట్టిన రాజా ఆశ్చర్య పోయాడు. పూచికపుల్ల అయినా కనపడ కుండా 'నీట్'గా ఉండే దవేజీ గదినిండా సిగరెట్ పీకలు, బూడిద అసహ్యంగా కనబడుతున్నాయి. మంచంమీద దుప్పటీ, తలగడా చిందర వందరగా పడిఉన్నాయి! మంచం పక్కనే ఉన్న బల్లమీద ఖాళీ చేసిన బీరుసీసాలు రెండుకాక ఇంకో సీసాలో సగం, తాగవలసిన సరుకుంది.

రాజా తల పంకించాడు. అప్పు డర్థ మయిందతనికి పిలవగానే తలుపులు ఎందుకు తీయబడలేదో, దవేజీ కళ్ళంత ఎఱ్ఱగా ఎందుకున్నాయో!

"ఏం భాయ్! ఎప్పుడూ మందు విషయంలో నీతిపాఠాలు వల్లించేవాడివి. ఈ నా టిదేం పని? ఇదే మొదటిసారా? లేక మాతో కబుర్లు చెబుతూనే చాటు మాటుగా గుటకేసే వాడివా! అబ్బే! ఏం లేదులే— ఒక్కసారే మూడు సీసాలు ఖాళీగా కనబడితేనూ!" రాజా నవ్వుతూ, హేళనగా అన్నాడు.

దవేజీ నీరసంగా 'మందహాసం' చేశాడు. అతను నవ్వినప్పుడు, బాగా ఉబ్బి, బరువెక్కిన అతని కనురెప్పలు కంగారుపడి ఎటు పోవాలో నిర్ణయించు కోవడానికి సమయం లేక అతని కళ్ళ మధ్యగా వచ్చి ఆగిపోయాయి.

"లేదు, గురూ! మనసు బాగాలేదు. కొంచెం పుచ్చుకున్నాను. అంతే! మూడు సీ షా ... లంటావేమిట్రా! ఇంకో సీ ... షా ... లో ఇంకా షగం ఉంటేనూ!" దవేజీ మాటలు ముద్దగా వెలువడుతున్నాయి. రాజా ఏమీ కంగారు



పడలేదు. మందు పుచ్చుకొని, అసలు తాగలేదన్నట్టుండే ఆరితేరిన నోరు రాజుది.

"అసలు సంగతేమిట్రా? మనసు పాడయిందని మందు పుచ్చుకున్నా నంటు న్నావ్! మందు పుచ్చుకోవలసినంత అవసరం ఏ మొచ్చిందిరా నీకు?" రాజు ప్రశ్నించాడు ఆశ్చర్యంతో.

దవేజీ అలవోకగా రాజువంక చూసి సిగరెట్టు వెలిగించాడు. గట్టిగా దమ్ము లాగి పొగ వదిలాడు. తనని తాగేవాడు, తాగి ఉన్నాడని ఆ సిగరెట్టు గమనించి నట్టుంది, పొగ వంకరటింకర్లుగా తూలుతూ గాలిలో ప్రయాణం చేస్తూంది. అది చూసి రాజు నవ్వాడు.

"నవ్వు, బ్ర... ద...ర్! నవ్వు! నీ కేం! మీ బాబు సంపాదించింది నీ మునిమనవళ్లకి కూడా సరిపోతుంది. నీ కేం, చీకా, చింతా! 'టింగురంగా' మని మీ బాబు కొనిచ్చిన బండేసుకు ఊరేగుతావ్. లేనివాళ్ల బాధలు నీ కేం తెలుస్తాయ్!"

రాజు మళ్లీ నవ్వాడు. శుభ్రంగా మూడు బీరుబుడ్లూ పట్టించేసి లేనివాళ్ల బాధలు డబ్బులేని వాళ్లాగా వల్లె వేస్తున్న ఆ దవేజీ అనబడే దండకారణ్యపు వేదాంత బ్రహ్మజీవి చూశాకా మళ్లీ, మళ్లీ నవ్వాడు.

"నవ్వకు, బ్రదర్! అది నేను భరించ లేను. తాగేసి పిడిలా మాట్లాడుతున్నా డని కదూ నీ అనుమానం? మూన్నెల్లి అద్దె కట్టకపోతే రూం ఖాళీ చేయమని ఇంటి ఓనరురాలు ఇందాకా సెలవిచ్చి పోయింది. లాండ్రీవాడొచ్చి పాతబాకీ కట్టక పోతే మొన్న తీసుకెళ్లిన నాలుగు టెరిలిన్ జతలూ వాపసివ్వనని పోయాడు. ఆఖరికి ఆ కిళ్లీకొట్టు అన్నవరంగాడు. . వాడు. . . నిన్న ఆఖరు సిగరెట్ పెట్టె ఇచ్చి, 'ఇదే ఆఖరు పెట్టె. వారం రోజుల్లోగా నా బాకీ గనక తీర్చకపోతే ఆ పై రోజు ఆ చొక్కా పంట్లాములతో నా కొట్టుముందునుంచి నడిచి వెళ్లలేవన్నాడు. సుబ్బయ్యగాడు తిండి అరువు పెట్టాడు కదా? ఆ టిక్కెట్లు కూడా అయిపోవచ్చాయి. దెబ్బకి బుర్ర గిర్రుమని తిరిగింది. నా అవసరం ఉన్న వాళ్ళు ఇంతమందున్నారా? అనుకొన్నాను. జేబులు తడుముకొంటే పన్నెండ్రూ పాయలు దొరికాయి. వెంటనే మూడు బీరుసీసాలు తీసుకొచ్చి పట్టించేశాను. ఇప్పుడిప్పుడే అప్పుల్ని మరిచిపోగలుగు తున్నాను కొంచెం" అన్నాడు.

"ఇంకో గంట పోతే మామూలేగదూ బాబ్జీ! ఆ ప్రాబ్లెమ్‌కి సొల్యూషన్ అన్వే షించు. వస్తా మరి" అంటూ వెళ్లిపోవ డానికి రాజు తయారయ్యాడు.

ప్రేమించే వాళ్లంతటి పిరికివాళ్లు మరొకరుండరు. ఎవరిని చూచినా, తమ గుట్టు వారి చేతుల్లో ఉందని దడుసు కుంటుంటారు... ప్రేమించి పెళ్లి చేసుకోవడం ఎంత కష్టమో ఈ కాలం పిల్లలకి తెలిసినంతగా ఎవరికీ తెలియవు. అసలు ప్రేమలో ఎంత ఈజీగా పడవచ్చో కూడా, ఈనాటి పిల్లలకే బాగా తెలుసు.

"కూర్చో, బ్రదర్! వెళ్లిపోతావేం? వెళ్లిపోకు. నిన్నేమీ ఇమ్మని బాధ పెట్టనులే. నా ఈ బాధలు వినే నీవు భయపడిపోతూంటే ఇవ్వన్నీ నే నెలా భరించను, బ్రదర్! భరిస్తూ ఎలా బ్రతికి ఉండను!" అన్నాడు దవేజీ చాలా దీనంగా మొహం పెట్టి.

"నువ్వు బ్రతకాలి. లేకపోతే ఆ వనజ, సువర్చల, వెంకటలక్ష్మి చచ్చి పోరూ! నువ్వూ, నీ ఊపిరీ లేకపోతే వాళ్లకి గుండె ఆడదని మొన్ననేగా ముగ్గురూ కాపీ తీసినట్టున్న ప్రేమ లేఖలు వ్రాశారు? నాకు చూపించావ్‌గా!" రాజు నవ్వుతూ అన్నాడు.

దవేజీ ఏమీ మాట్లాడలేదు. కాసేపు మౌనంగా ఉన్నాక "వాళ్లే, గురూ, నా కొంప తీసింది. వాళ్ల వెనకాలే తిరుగు తున్నానని మా నాన్నకి తెలిసి. . . నెలకి . . . మూడొందలూ పంపేది. . . . . . అందులో సగమే పంపుతున్నాడు. ఇదివరకటి పరపతిమీద అప్పులు పుట్టాయి. . . మూడు నెలల్నించీ వెల్లు వేయక పోయే సరికి . . . పీకెల మీద. . . విరగ్గొట్టిన. . . బీరు. . . సీసాల్లా కూర్చున్నారు. ఏం చెయ్య మంటావ్, బ్రదర్?" అన్నాడు దవేజీ కొంచెం సీరియస్‌గా.

రాజు కొంచెం హేళనగా నవ్వి, "పోనీ, ఆ వెంకటలక్ష్మి నడగలేకపోయావా? వాళ్ల నాన్నకి ఒక్కర్తే కూతురుకదా! పైగా నీ ఊపిరి లేకపోతే ఆవిడ బ్రతకదుగా! నీ ఊపిరితో ఆవిడ ప్రాణం కాపాడుకోవడం కోసం– ఆవిడేమయినా సర్దమను. ఆవిడ వేలికున్న డైమండ్ రింగు ఇచ్చేస్తే నీ కరువు తీరిపోతుంది" అన్నాడు. అతనికి ఆ ఉంగరం ఖరీదెంతో బాగా తెలుసు. వెంకటలక్ష్మి నాన్న రాజు వాళ్ల షాపులోనే ఆ ఉంగరం కొంటూండగా రాజు పక్కనే ఉన్నాడు.

"ఛ! ఛ! ఇంత బ్రతుకూ మా నాన్న సొమ్ముతో బ్రతికి ఇప్పుడు ఒక ఆడది, పైగా పరాయిదాని సొమ్ముతో బ్రతక మంటావా! అంతకంటే చావమని చెప్పు, చచ్చిపోతాను." దవేజీ ఆవేశంతో అని గోడకి నీరసంగా చేరబడ్డాడు.

"నే నిన్నెలా చావమని చెబుతాన్రా నాన్నా! నువ్వు చస్తే నే నీకింతకు మునుపు ఇచ్చిన అయిదొందలూ ఎలా తిరిగొస్తాయిరా, బాబ్జీ! నువ్వు ఆ డబ్బుట్టు కెళ్లి వాళ్లందరికీ చీరలు కొని మెహర్బానీ కోసం గుమ్మరించావు కదురా! నేనేమయినా అడిగితే వాళ్లు చెప్పుచ్చుకు కొడతారు. నా బాకీ అడుగుదామని నే నొస్తే నువ్వు సోదంతా మొదలు పెట్టావు కదురా, బాబాయ్!" అని మనసులో చిరాకుపడి, పైకి మాత్రం—"నువ్వు చస్తే వాళ్ల ఊపిరి ఆగిపోతుంది కదురా! నువ్వు లేకపోతే. . ." అన్నాడు.


"ఛప్! నోర్మూయ్యి! ఇంకెప్పుడూ ఆ ఉత్తరాల గొడవెత్తకు. ఇందాకట్నుంచీ అదే గొడవ. అయిదొందలు అప్పిచ్చిన స్నేహితుడివి గదా అని అది చూపిస్తే ఊరంతా టాం టాం చేసేలాగున్నావే. ఇంకా గొడవెత్తకు మరి" అన్నాడు కోపంగా దవేజీ.

రాజు బలవంతంగా నవ్వాడు. "సరేలే! నీ కింకా మత్తు తగ్గలేదా? అబ్బే! ఏమీ లేదులే. కాస్త సరిగ్గా మాట్లాడు. వినలేక ఛస్తున్నాను" అన్నాడు. దవేజీ చిరునవ్వు నవ్వాడు. జుట్టులోకి వేళ్లు పోనిచ్చి ఓసారి జుట్టు పీక్కున్నాడు. "గురూ! ఓ చిన్న సలహా" అని పెద్ద సలహా ఇస్తున్నట్టుగా మొహం పెట్టాడు. రాజు ఆసక్తిగా ముందుకి వంగాడు.

"గురూ, నువ్వే ఆ అయిదొందలూ సర్దకూడదూ?" అడిగాడు దవేజీ.

రాజు కోపంగా ఏదో అనబోయి తమాయించుకొని, "నా పరిస్థితి నీకు తెలిసికూడా నన్నెందు కేడిపిస్తావ్, గురూ! ఆ అయిదొందలూ మా నాన్న కన్నుగప్పి తీసుకొచ్చేటప్పటికే గగనమయింది. మళ్ళా ఇంకో అయిదొందలు . . . కష్టం, గురూ!" అన్నాడు.

(తరువాయి 38 వ పేజీలో)



అంబ
ఫొటో—ఎస్. బి, టకల్కర్ (కొల్హాపూర్)

## ఆపద్ధర్మం

(35 వ పేజీ తరువాయి)

దవేజీ గబుక్కున మంచంమీంచి లేచాడు. రాజా కూర్చున్న కుర్చీ దగ్గరకు వచ్చి రాజా చేతులు పట్టుకొన్నాడు. “గురూ! ఇవి కాళ్లు కాదు, చేతులు” అన్నాడు దీనంగా మొహం పెట్టి.

రాజాకినవ్వొచ్చింది. ఆపుకోలేక నవ్వేసి, “అవును, ఇవి చేతులే” అన్నాడు.

దవేజీ సర్దుకొన్నాడు. “కాదు, ఇవి కాళ్లు” అన్నాడు.

“శుభ్రమయిన చేతుల్ని పట్టుకొని కాళ్లంటావేమిట్రా! కాళ్లయితే బూట్లేవీ” అన్నాడు రాజా దవేజీని కాస్సేపు ఏడిపించడానికి.

“బూట్లున్నా లేకపోయినా ఇవి కాళ్లే, గురూ! ఎందుకంటే అప్పడుగు తున్నానుకదా?” అన్నాడు దవేజీ దీనంగా.

రాజా ఆలోచిస్తున్నట్టుగా మొహం పెట్టాడు. “సారీ, బ్రదర్, నీకు కష్టం కలిగించినందుకు. నిజంగా నాకు వీలు పడదు” అన్నాడు.

“ఎలాగో వీలు చూసుకుని సర్దు, గురూ! బాబ్బాబు, చచ్చి నీ కడుపున పుట్టి నిన్ను బాధ పెట్టను. మా ఊరెళ్లగానే పట్టుకొచ్చి నీ కిచ్చేస్తాను. నువ్వెలాగయినా సరే సర్దు” అన్నాడు దవేజీ.

“నన్ను చంపి నువ్వు చావకు. ఇద్దరం బ్రతికే ఉందాంగానీ— అదే— ఆ అయిదొందలా ఎలాగా అని? అబ్బే! చాలా కష్టం, గురూ! అందాకా నా దగ్గరో ఇరవై ఉంది” అంటూ జేబులోంచి ఇరవై తీసి దవేజీ చేతిలో పెట్టి, “వస్తాను, గురూ! నువ్వే ఏదో ఆలోచించు. అయామ్ రియల్లీ సారీ” అంటూ గదిలోంచి బయటపడి స్కూటర్ స్టార్ట్ చేసి, దవేజీ పిలుపుకికూడా అందనంత దూరం పోయాడు.

దవేజీ విచారంగా మళ్లీ కూలబడ్డాడు మంచంమీద. ‘అయిదొందలూ ఇవ్వవు కదురా! సరేలే— నా కెందు కిస్తావు? అంతకు ముం దిచ్చిన అయిదొందలూ జ్ఞాపకం చేసిపోవడానికి వచ్చావు, పులి మీద పుట్ర లాగా. జేబులో వెయ్యి రూపాయలకి తక్కువ నేనుకు తిరగవు. ఇంకో అయిదొందలు స్నేహితుడు నోరు విడిచి రెండోసారి అడిగాడు అనయినా ఆలోచించకుండా పోతావుగా? నా అవసరం నీ కిక రాదంటావా! సరేలే, ఈ ఇరవై అయినా ఇచ్చిపోయావు— ఓ నాల్రోజులపాటు గ్రాసానికి’ అనుకొంటూ లేవబోయి ఇంటికప్పు కేసి చూసి, ఆ ఇల్లు, ఆ ఇంటికి ఇవ్వవలసిన అద్దెతాలూకు బాకీ, ఆ ఇంటి ఓనరు



వేసవి ఫోటో—ఎస్. ఎన్. రావు (మద్రాసు-28)

రాలు వగైరా జ్ఞాపకం వచ్చి మళ్లా మంచంమీద కూలబడిపోయాడు, విచారంగా.

‘మన కింకో దారి లేదు. అరిచి గీపెట్టినా తను పంపేదానికన్నా ఒక్క పైసా అయినా పంపననీ, ఇంకా పంపమని రాస్తే అదికూడా పంపననీ నాన్న రాసే సేడు. మన కిక ఒకటే మార్గం. అదే రాజాగాణ్ణి అడగడం. అడిగాను— లాభం లేదన్నాడు. ఇక కాటు వేయాలి.

ఆ వెంకటలక్ష్మినీ వాళ్లనీ అడగ మంటాడు వెధవ! నా కా మాత్రం తెలివి లేకే! వెంకటలక్ష్మి దగ్గర అప్పుడో వందా, ఇప్పుడో వందా —అలా తీసుకొంటూనే ఉన్నాను. అయినా చాలడం లేదు. సువర్ణం సరేసరి. ఇక వనజ— “దవేజీ! ఓ ఇరవై ఇయ్యి” అని దర్జాగా అడిగి పట్టుకు పోతుంది. దాన్ని ఏమనడానికీ లేదు. వనజ వల్లేగా వాళ్లంతా పరిచయ మయ్యారు. వీళ్లందర్నీ చూసి ఆ రాజా గాడు ఏడ్చుకొంటూంటే గదూ, తను ఉషారాణిని పరిచయం చేయించింది. విశ్వాసఘాతకుడు. అయిదొంద లడిగే సరికి మొహం మాడ్చుకొని ఇరవై ఇచ్చి పోయాడు— వెధవ! మా ఊ రెళ్లగానే మా అమ్మ దగ్గర బెల్లించి ఈ వెధవకి పారేయనా? పైగా “నువ్వే ఆలోచించు, గురూ, ఏదో ఒకటి” అని పోయాడు!’ అనుకొంటూ గొణుక్కుంటూ కూర్చున్న దవేజీ ఒక్కసారి మంచంమీంచి ఎగిరాడు.

‘ఒరేయ్! దొరికావురా! కాలేజీబ్యూటీ ఉషారాణిని పరిచయం చేసినందుకయినా నువ్వో వెయ్యి ఫర్దవచ్చే! అదికూడా నిలబెట్టుకోలేదు నువ్వు. దొరికావ్‌రా! నీ జుట్టు నా చేతుల్లో పెట్టుకొని ఇందాక ట్నుంచీ ఆలోచిస్తున్నానా! ఛీ! ఛీ! నా చేతిలో ఉన్న నీ జుట్టుని నే నిన్నాళ్ల నుంచీ చూడలేదు. చూద్దువుగాని నా తడాఖా. నువ్వే నా కాళ్ల దగ్గరి కొస్తావు రా’ అనుకొంటూ గ్లాసులో ఆఖరి గుక్క ఉంటే గుటకేశాడు దవేజీ.

• • •

ఇదంతా జరిగిన నాలుగు రోజుల తరవాత— ఓ అందమయిన సాయంత్రం, అంతకన్నా అందమైన ఉషారాణిని స్కూటర్ వెనకాల ఎక్కించుకొని ఝామ్మని పోతున్నాడు రాజా. రెండు చేతులతోటీ రాజా భుజాలని గట్టిగా పట్టుకొని, పరిచితమైన మోటార్ సైకిల్ చప్పుడు విని వెనక్కి చూసిన ఉషారాణి రాజాను పట్టుకున్న చేతులను సడలించి, “రాజా, అన్నయ్య. . .” అంది.

రాజాకి స్కూటర్ హోరులో ‘రాజా’ అన్న ముక్క వినపడిందే తప్ప ‘అన్నయ్య’ అన్న ముక్క వినపడలేదు.

“రాజా! ప్లీజ్, స్కూటరాపు” అని గట్టిగా అరిచింది.

రాజా వెంటనే బ్రేకుమీద కాలేసి స్కూట రాపేశాడు.

“ఏమయింది?” అన్నాను.

“ఇంకా ఏమీ కాలేదు. వెనకాల వస్తున్న ఆ మోటార్ సైకిల్ మీద మా అన్నయ్య వస్తున్నాడు.” కంగారుపడుతూ ఆయాసంగా అంది.

“మా అన్నయ్యా! మొన్న ఫ్రీ స్టైల్ కుస్తీపోటీల్లో ఫస్ట్ ప్రైజ్ వచ్చిందే, అతనా?” అని అడిగి, ఉషారాణి అవునన్నాక గతుక్కుమన్నాడు.

“మరిప్పు డేం చేయడం? స్కూటరెక్కు. పోదాం అతనికి అందకుండా” అన్నాడు రాజా. అన్నాక, అంతకంతకూ దగ్గరవుతున్న శబ్దం విని అది బుల్లెట్ అని గ్రహించి ‘ఎంత స్పీడుగా పోయినా అతని కెక్కడో అక్కడ దొరక్కపోం’ అనుకొన్నాడు. ఇద్దరికీ గుండెలు దడదడ లాడుతున్నాయి.

వీళ్లు ఇంతసేపూ ఎవరి గురించి భయపడుతున్నారో, ఆ మనిషి వాహనాన్ని వీళ్లపక్కగా నిలిపాడు. ఇంజన్ ఆఫ్ చేసి ఉషారాణి పక్కనే దిక్కులు చూస్తూ నిలుచున్న మనిషిని కళ్లు చిట్లించి చూసి, ‘ఎవ రీ మనిషి?’ అన్నట్టుగా ఉషారాణి అనబడే అతని చెల్లెలి వంక చూశాడు.

ఉషారాణి ఎ. వి. ఎన్. కాలేజీలో ఫైనలియర్ స్టూడెంటయినా, కాలేజీ అబ్బాయిలకి పిడుగు అయినా వాళ్లన్నయ్య ఎదురుగా నిలబడలేకపోతూంది. అలా వణుకుతూనే సభ్యత కోసం— “ఈయన . . . ఈయన రాజు అనీ, పూర్ణా మార్కెట్టు దగ్గరగా ‘రాజా జ్యూయలరీ’ షాపుందే ఆయన. మా కాలేజీలోనే బి. ఎ. ఫైనలియర్ స్టూడెంటు” అనేసి రాజాకేసి తిరిగి, “నేను చెప్పానే మా అన్నయ్య! వీడే. మొన్ననే కుస్తీపోటీల్లో ప్రథమ బహుమతి కొట్టేశాడు” అంటూ తైరు కొట్టింది. పరిచయా లయ్యాక నమస్కారా లయ్యాయి.

ఉషారాణి అన్నయ్య కొంచెం ఉబ్బాడు. క్షణంసేపు తనొచ్చిన పని మరిచిపోయి గర్వంగా తన నలభై అంగుళాల ఛాతీ వంక చూసుకొన్నాడు. అంతలో జ్ఞాపకం వచ్చింది తనొచ్చిన పని.

బిక్కమొహం వేసుకొని, సముద్రం కేసి చూస్తున్న రాజాకేసి చీకాగ్గా చూసి, “చెల్లాయ్! ఇలా రా” అని రాజాకి ఓ నాలుగడుగుల దూరం తీసుకెళ్లాడు ఉషారాణిని. పాపం! సభ్యత తెలిసిన మనిషి! “ఉషా! నీ గురించి ఇంత చెడుగా ఊహించనయినా లేదు. నువ్వు కాలేజీకి చదువుకోవడానికి పోతున్నా వనుకొన్నాను గానీ, ఇల్లా మగాళ్ల వెనకాల స్కూటర్ల

మీద ఊరేగుతున్నా వనుకోలేదు. నీ చదువు పూర్తయ్యాక నీ పెళ్ళి చేసేసి, నేనూ వివాహం చేసుకొందామనుకొంటు న్నట్టు నీ క్కూడా తెలుసుకదా? ఇగా అయితే నా పెళ్ళి అయినట్టే'' అని మందలించాడు.

రాజు కీ మాటలన్నీ వినపడుతూనే ఉన్నాయి. వినలేక సముద్రంలో దూకేద్దా మనుకొని, తన కీత రాదన్న విషయం జ్ఞాపకం వచ్చి ఆ ప్రయత్నాన్ని విరమించు కొన్నాడు. ఉషారాణి అన్నయ్య రాజుకి దగ్గరగా వచ్చాడు.

''మిస్టర్ రాజూ! ఒక పెళ్ళికాని ఆడపిల్లను సొంత పెళ్ళాంలా స్కూటర్ మీా దెక్కించుకొని తిరగడానికి ముందు నువ్వు కొంచెం ఆలోచించవలసింది — 'నేనుకూడా వెంటేసుకు తిరిగే ఆడ పిల్లకు ఇంకా పెళ్ళి కాలేదు' అని. ఇక ముం దిలా జరగడానికి వీల్లేదు.

మా ఉషకి పెళ్ళి నిశ్చయమయినట్లే. ఇంతవరకూ 'గ్రూమ్' ఎవరో ఎవరికీ తెలీకుండా ఉంచాను. నీకు తెలియడం తక్షణావసరం కాబట్టి చెబుతున్నాను.

ఈ ఏడు నాతోబాటే పోటీల్లో 'పార్టిసిపేట్' చేసి సెకండ్ ప్రైజ్ పొందిన కరుణాకరం. ఇకముందు నువ్వు మా చెల్లెల్ని వెనకాలేసుకుని తిరుగుతే ముఖ్యంగా — నీకు బాగుండదు'' అని వార్నింగిచ్చేసి, ''ఉషా! రా'' అంటూ చెల్లెల్ని తీసుకుపోయాక రాజు కొంచెం మనుషుల్లో పడ్డాడు.

'ఉషారాణి తన కో వస్తాదు అన్నయ్య ఉన్నట్టు చెప్పిందిగాని, ఇంత ప్రమాదకర మయిన మనిషి అని చెప్పలేదే. అసలు వాడి కెలా తెలిసి ఉంటుంది? స్పెషల్ బ్రాంచి ఏజెంటులా వెనకాలే నీడలా వచ్చాడు. నయం. ఆయన చెయ్యి చేసుకోలేదు గానీ, లేకపోతే ఈపాటికి తను కె. జి. హెచ్. ఆర్థో పేడిక్స్ స్పెషలిస్టు దగ్గరి కెళ్ళవలసొచ్చును.

ఉష లేందే తను బ్రతకలేడు. ఎలా గయినా నాన్న నొప్పించి ఉషనే పెళ్ళాడా లనుకొన్నాడు. కాని, వీడు... ఈ ఉష అన్నయ్యగాడు ... ఇంకెవడో శాండో గాడితో ఉషకి సంబంధం నిశ్చయించా నంటాడేమిటి? నా అందాల ఉష... రోజాపూవులాంటి ఉష— శంఖం లాంటి ఉషమెళ్ళో వా డెవడో తాళి కట్టడానికి వీల్లేదు. మరి ఏం చేయడమో?

వాళ్ళన్నయ్య పెద్ద శాండో అను కుంటే,ఇంకో శాండోగాణ్ణికూడాఇందులో ఇరికించాడు. ఇప్పుడు ఏమయినాపొరబాటు గాని చేస్తే వాడుకూడా వస్తాడుగావును తనని తన్నడానికి. ఇక కె.జి.హెచ్. కి కాదు పోవలసింది, ఏకంగా పరలోకానికే' అనుకొంటూ ఏం చేయాలో పాలుపోక దిక్కులు చూస్తూ నిలుచున్న రాజు కళ్ళలో అంతకు ముందే వెళ్ళిన కారు లేపిన దుమ్ము పడింది.

• • •

''మీరు ఉషారాణి అన్నయ్యకదూ? మొన్న ఫ్రీ స్టైల్ కుస్తీపోటీల్లో మీరేకదూ ప్రథమ బహుమతి కొట్టే శారు? ఉష చెప్పింది లెండి. అప్పట్నుంచీ మిమ్మల్ని చూద్దామంటే పడలేదు.'' వనజ గబగబా మాట్లాడేస్తూంది బెదురు లేకుండా.

ఉషారాణికి కాలేజీలో ఫీజు కట్టడాని కని వచ్చిన వాళ్ళన్నయ్య, ఆ పని ముగించు కొని మోటార్ సైకిల్ స్టార్టు చేయ బోతూ ఆ మాటలు వినపడిన కేసి చూశాడు. మొదట తనని కాదేమో అనుకున్నాడు. 'ఉషారాణి అన్నయ్య' అంది అని జ్ఞాపకం తెచ్చుకొని, తననే అయి ఉంటుందని అనుకున్నాడు. మొదట అతను తెల్లబోయాడు. తరవాత తనతో మాట్లాడేది అందమయిన ఆడపిల్ల అని జ్ఞాపకం వచ్చి, తన బలమయిన కండల్ని ఓసారి గర్వంగా చూసుకొని, ''అవును. ఉషారాణి నా చెల్లెలే'' అన్నాడు. అన్నాక— ''మీా పే'' రన్నాడు. చెప్పాక— ''కాఫీ తాగొద్దాం రండి'' అన్నాడు.

ఇప్పుడు తెల్లబోవడం వనజ వంతు అయింది. ఇంత తొందరగా కాఫీకి రమ్మనే మగాణ్ణెవణ్ణీ ఇంతవరకూ తను చూడ లేదు. ''అవునుగాని, మీా పేరు?'' అడి గింది.

''జోగీంద్ర'' అన్నాడు.

జోగీంద్ర తొందర జోగీంద్రది. ఇంతకాలం ఏ అమ్మాయీ తనని దగ్గరగా వచ్చి ఇంత ఇదిగా పలకరించిన పాపాన పోలేదు. తన ఆకారాన్ని చూసే దూరంగా పోయేవారు. ఒక్కొక్కప్పుడు 'ఎందు కొచ్చిన కసరత్తు' అనుకొనేవాడుకూడా!



ఒక్కనాటి మురిపెం

ఫోటో —పి. ఎమ్. వరప్రసాదరావు (గుంటూరు)

అటువంటి వాడికి అవకాశం రావాలే గాని, వస్తే వదులుతాడా!

వనజా, జోగీంద్రా కాఫీకెళ్ళి, అక్క ణ్ణుంచి సినిమా చూసి, ఆపైన బీచి కెళ్ళారు.

• • •

''ఒరేయ్, దవేజీ! కాలేజీకి రావడం లేదే?'' అంటూ తెచ్చి పెట్టుకున్న ఆప్యాయతతో ప్రశ్నించిన రాజును చూసి, ''కూర్చో'' అన్నాడు దవేజీ.

''నీకు తెలియందేముంది, గురూ! నిన్నటితో హోటల్ టిక్కెట్లుకూడా అయిపోయాయి'' అన్నాడు జాలిగా, లోతుకుపోయిన బుగ్గల్ని కప్పేసిన గడ్డాన్ని చేత్తో నిమురుకొంటూ. మనసులో మాత్రం— 'ఎవడి కోసం వస్తావురా! నీ కీ అవసరం రాకపోతే, నేనీ గదిలో ఇలాగే సజీవ సమాధి అయిపోయినా, చూడ్డాని కయినా రావు నువ్వు' అనుకొని, ''ఏం గురూ! దారి తప్పొచ్చినట్టున్నావ్!'' అన్నాడు.

''అచ్చే! అదేం లేదురా. అతి ప్రయత్నంమీద నాలుగొందలు సంపా దించాను. జాగ్రత్తగా వాడుకో. ఇచ్చి పోదామనే వచ్చాను. డబ్బు జాగ్రత్త'' అంటూంటే దవేజీ ఆశ్చర్యపోలేదు. అతనికి తెలుసు వా డిలా వస్తాడని. అందుకే అవసరంగా చెయ్యి చాపాడు. చేతిలో పడిన నోట్లని లెక్కయినా చూడకుండా 'పిల్లో' క్రింద భద్రపరి చాడు. తరవాత ''థాంక్స్'' అన్నాడు.

రాజుకి కోపం రాలేదు. ''దవేజీ! చెప్పడం మరిచాను. నువ్వో సాయం చేయాలోయ్!'' అన్నాడు. అన్నాక సంగ తంతా చెప్పుకొచ్చాడు.

అంతా విన్నాక దవేజీ''తిరగాలి,గురూ! డబ్బు ఖర్చవుతుంది. ఇంకో ఆరొంద లిలా పారేయ్'' అన్నాడు.

రాజు తెల్లబోయాడు. అవసరం. తప్పదు. జేబులో చెయ్యి పెట్టి ఆరు వందలూ తీసి, ''మా నాన్న బాంకులో వెయ్యమని ఇచ్చాడు. నీ కిచ్చాను. ఏమం టాడో, ఏమిటో! సరే, నా కే సంగతీ ఎప్పుడు చెబుతావ్?'' అని అడిగాడు దవేజీమీద నమ్మకంతో.


''రేపు సాయంత్రం'' అన్నాడు దవేజీ.

''నన్ను నిలబెట్టాలి సుమా!''

''తప్పకుండానూ.'' నవ్వుతూ హామీ ఇచ్చాడు దవేజీ. హామీ ఇచ్చాక రాజు వెళ్ళిపోయాడు. ఆపైన పరుపుక్రింద డబ్బు లెక్కెట్టుకుని, పక్కింటి కుర్ర వాణ్ణి కేకేసి, బ్లేడు కోసం పంపిం చాడు, ఆనందంగా ఈల వేసుకొంటూ.

ప్రథమ ఆంధ్ర రాజధాని

# శ్రీకాకుళం



శ్రీకాకుళాంధ్ర విష్ణు దేవాలయ గోపురం

"రాజరాజాంధ్ర విష్ణుని రాజధాని
కలుషములకెల్ల పిడుగు శ్రీకాకుళంబు
కన్నులకు గట్టినట్లుగ గానబడెను
వేదకాలమునాటి ముత్తైదువట్లు"
—విశ్వనాథ.

కృష్ణాతీరంలోని శ్రీకాకుళం ఆంధ్రుల ప్రథమ రాజధాని. దీనిని కాకులుడు అనే రాజు నిర్మించినందున దీనికి ఈ పేరు వచ్చింది.

కాలనాథుడనే రాజును ఆంధ్ర విష్ణువుగా ప్రజలు కీర్తించి, అవతారమూర్తిగా భావించి ఇక్కడి ఆంధ్ర విష్ణు దేవాలయాన్ని నిర్మించి ఉంటారు.

కావ్యకంఠ గణపతిముని రచించిన అసంపూర్ణ నవల 'పూర్ణ' ('సత్యప్రభ' పేరున ఆంధ్రప్రభ వారపత్రికలో ప్రకటింపబడినది) లో భయంకరమైన నిశంభుని హతమార్చడానికే పుట్టాడు, ఆంధ్ర సామ్రాజ్య సేనా వాహినికి అధ్యక్షుడు యువరాజు కాలనాథుడు. అతడు మహా యోగినియైన రాజకాళి కుమారుడు. అతడు విష్ణ్వంశ సంభూతుడై పుట్టినట్లు భగవాన్ జటాముని తెలుసుకొన్నాడు కాన, ఆంధ్ర విష్ణువనే పవిత్ర నామం సిద్ధించింది అని వ్రాశారు.

క్రీ. శ. 1515 లో శ్రీకృష్ణ దేవరాయలు ఆంధ్ర విష్ణువును దర్శించగా, ఆ దేవుడు రాయలకు కలలో కనిపించి దేశ భాషలందు తెలుగు లెస్సయైన తెనుగున 'ఆముక్తమాల్యద' రచింప ఆజ్ఞ ఇచ్చాడు.

ఈ విధంగా ఆంధ్ర పంచ కావ్యాలలో ప్రౌఢమైన కావ్య నిర్మాణానికి స్వామి కారణమైనాడు.

ఈ దేవుని స్థల పురాణంలో నాగదేవర భట్టారకుడనే బ్రాహ్మణునకు ఆంధ్ర నాయకస్వామి జన్మించి, ఒక బ్రాహ్మణ కన్యను వివాహమాడినట్లు వ్రాయబడినది.

శ్రీకాకుళంలో కొంతకాలమే రాజధాని ఉండి, శాతవాహన చక్రవర్తి దీపకర్ణి కాలమున ధాన్యకటకమునకు మార్చినట్లు చరిత్రకారులు భావిస్తున్నారు. రాజధానిగా ఉన్న కాలంలో మహాభోగం అనుభవించినట్లు దీని సమీపంలోని ఘంటసాల చరిత్ర వల్ల తెలుస్తున్నది.

ఒకనాటి స్వామి దుస్స్థితిని చూసి దుఃఖితుడైన కాసుల పురుషోత్తమ కవి—

"చిత్ర చిత్ర ప్రభావ దాక్షిణ్య భావ
హత విమత జీవ శ్రీకాకుళాంధ్రదేవ"

మకుటంతో మనోహరంగా 'ఆంధ్ర నాయక శతకం' రచించారు.

ఫలితంగా స్వామి దైన్యస్థితి తొలగిపోయింది.

పవిత్ర కృష్ణానదీ తీరాన సౌధ గోపురాలతో విలసిల్లుతున్న ఆంధ్రనాయక స్వామి దేవాలయం దర్శించి, ప్రాచీన ఆంధ్రుల నైపుణ్యం స్మరించి ఆనందించని ఆంధ్రు డుండడు. ★

రచన:
**రావిమాకుల శ్రీరాములు**
ఫోటో:
**పి. సత్యనారాయణ మూర్తి**

---

ఆ మర్నాటి మధ్యాహ్నం అతని గదిలో— "వనజా! కాయా, పండా?" అని అడిగాడు దవేజీ.

"నీకు తెలీదా ఈ వనజ సంగతి! ఇదిగో, ఉష వాళ్లన్నయ్యకు 'వాళ్ల చెల్లెలు ఎవరితోనో తిరుగుతూందనీ, కనిపెట్టమనీ నువ్వు వ్రాసిన ఉత్తరం.

జోగి ఓ పట్టాన చూపించలేదు నాకు. చూపించాక అతనికి తెలియకుండా తెచ్చేశాను. ఆ కరుణాకరానికే ఇచ్చి చేస్తానంటాడు ఉషని.

'చాల్లే, మహానుభావా! ఉషని రాజా ప్రేమించాడు. ఉషకూడా డిటో. మహాశయా! వాళ్ల కడ్డు రాక. నువ్వడ్డు వెడితే, వాళ్ళు ఏ తిరుపతో పోయి ఆ కాస్తా అయిందనిపించుకుని వస్తారు. ఆ ముచ్చటేదో మనమే జరిపించేద్దాం' అన్నాక ఒప్పుకున్నాడులే." వివరంగా దవేజీకి చెప్పింది వనజ.

"అవునట్టు, వనజా, ఇదిగో నీ మూడొందలూ. రాజాగాడి దగ్గర ఆరొందలు పుచ్చుకొన్నాను. చాలా కాలమయింది, మనం హాయిగా తిరిగొద్దాం పద" అంటూ వనజని దగ్గరికి తీసుకోబోయాడు.

"దవేజీ! ప్లీజ్! ఇన్నాళ్లూ జరిగిందేదో జరిగింది. ఆ మూడొందలూకూడా నువ్వే ఉంచుకో. నీతో చెప్పనందుకు నన్ను మన్నించు. జోగి, నేనూ మారేజ్ చేసుకోబోతున్నాం. నా కున్న ఒక్కగానొక్క అమ్మకూడా దీనికి ఒప్పుకొంది. ఇప్పుడు అంతా నిశ్చయమయ్యాక కూడా నీతో తిరిగితే బాగుండదు. నువ్వేమీ అనుకోకు. ఇకమీదట మనం పట్టి స్నేహితుల్లాగే ఉండిపోదాం! నువ్వు నీ అవసరానికే చేసినా, నా కో ఉపకారం చేశావు జోగిని చూపించి—ఏమంటావ్?" అంది వనజ, బాధగా నవ్వుతూ.

"దానికి నా అభ్యంతరం దేనికి! ఇబ్బందుల్లో ఉంటే అవకాశం ఉండి కూడా మళ్లీ ఇచ్చేస్తానా, బాబూ, అన్నా కూడా వాడు వినలేదని ఏడిపించా నంతే. ఇదీ వాడి మంచికేలే. కానీ, వనజా, ఈ డబ్బవసరం ఉండే మనిషిని పీక్కు తింటుందనుకో! సరే! ఈ రోజు మంచి న్యూస్ చెప్పావు. దానికి నా బహుమతి ఏమిటో తెలుసా?" అంటూ అల్మైరా దగ్గరికెళ్లి అందులోంచి ఓ ఉత్తరాల కట్ట వనజముందు పారేసి, "ఇందులో నువ్వు వ్రాసినవికూడా ఉన్నట్టు జ్ఞాపకం. ఏరేసి పట్టుకుపో. పెళ్లికి పిలవడం మాత్రం మరిచిపోకేం" అన్నాడు దవేజీ ప్రేమగా.

మెరుస్తున్న కళ్లతో 'అలాగే' అన్నట్టు చూసింది వనజ. ★